పాలేరు హైవే లో రోడ్డు ప్రమాదం

ఆటో డ్రైవర్ మృతి

పాలేరుఆర్సీ.07డిసెంబర్(తరంగాలు):కారు ఆటోను ఢీకొట్టడంతో ఆటోడ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన పాలేరు నియోజకవర్గంలో చోటుచేసుకుంది.కూసుమంచి ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామానికి చెందిన బానోతు సుందర్ నాయక్ ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.పాలేరు హైవే పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ బానోతు సుందర్ నాయక్ మృతి చెందాగా ఆయన భార్యకు తీవ్ర గాయాలయ్యాయి.5ఏళ్ళ క్రితం రోడ్డు ప్రమాదంలో తన తండ్రి మృతి చెందాడు.కారు డ్రైవర్ పరారీలో ఉన్నాడని,కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ నాగరాజు తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుడి

వివరాల సేకరణలో గోప్యం

పాలేరు ఆర్సీ. 07డిసెంబర్ (తరంగాలు):
తిరుమలాయపాలేం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఇందిరమ్మ ఇండ్లు సర్వే నిమిత్తం ప్రభుత్వం నిర్దేశించిన మొబైల్ యాప్ నందు దరఖాస్తుల విచారణ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ. యస్.కె.శిలార్ సాహెబ్, తహశీల్దార్ పి.వి.రామకృష్ణ, యం.పి.ఓ. పి.సూర్యనారాయణ, ఉపాధి హామీ ఏపిఓ కె.నరసింహారావు, ఐకెపి ఎపిఎం అలివేలు మంగమ్మ, పంచాయతీ కార్యదర్శులు , ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

పెరిక సింగారం గ్రామంలో అంతర్గత

సీసీ రోడ్లకు శంకుస్థాపన

కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

పాలేరు ఆర్సీ .07డిసెంబర్(తరంగాలు)
కూసుమంచి మండలంలోని పెరిక సింగారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషితో మంజూరైన సుమారు 30 లక్షలు ఈజీఎస్ అంతర్గత సీసీ రోడ్లకు శనివారం కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్ రావు , మాజీ సర్పంచ్ వాసంశెట్టి వెంకన్న, నేలకొండపల్లి ఏ ఎం సీ డైరెక్టర్ తిప్పని సరోజన, సొసైటీ డైరెక్టర్ నరసయ్య, చాట్ల పరుశురాం, గ్రామ పెద్దలు కందులూరి ఏడుకొండలు , బరిసెట్టి శ్రీనివాసరావు, గునుగుంట్ల సూరయ్య, సంద్ర ఉపేందర్, కందులూరి లక్ష్మీనారాయణ, నరేష్ గోపి, గ్రామ వార్డు సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

మృతుని కుటుంబానికి అండగా కౌడగాని

రాజు భౌతిక దేహానికి నివాళులర్పించి,ఆర్థిక సహాయం అందజేసిన వర్ధన్నపేట పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా

వర్ధన్నపేట ప్రతినిధి,07డిసెంబర్(తరంగాలు): వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మునుకుంట్ల రాజు అనారోగ్యంతో శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా మృతిని భౌతిక దేహాన్ని సందర్శించి,పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, పిఎసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో తూల్ల కుమారస్వామి,మాజీ దేవస్థాన చైర్మన్ ఏరుకొండ వేణుగోపాలరావు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దమ్మాయిగూడెంలో అన్ని డిపోల

ఎక్స్ ప్రెస్ బస్సులను ఆపాలి

పాలేరు ఆర్సీ.07డిసెంబర్(తరంగాలు):ఖమ్మం నుండి దమ్మాయిగూడెం,బచ్చోడు, కాకరవాయి,సూర్యాపేట మీదుగా హైదరాబాద్ బస్సులను నడిపించాలని శనివారం ధమ్మాయిగూడెం గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తిరుమలయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు(ఎస్ వి) అధ్యక్షతన రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్(ప్రజాపంద) అనుబంధ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఎ ఐ పి కే ఎం ఎస్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామం అన్ని గ్రామాలకు సెంటర్ గా ఉన్నందున ఖమ్మం, సత్తుపల్లి, భద్రాచలం, మధిర, తొర్రూరు, వరంగల్, హనుమకొండ, కరీంనగర్ తదితర డిపోల ఎక్స్ప్రెస్ బస్సులను ఆపాలని ఆయన అన్నారు. రామిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉన్న టైంలో ఖమ్మం డిపో నుండి తిరుమలాయపాలెం, దమ్మాయిగూడెం, బీరోలు, బచ్చోడు, కాకరవాయి, కోటపాడు, సూర్యాపేట మీదుగా హైదరాబాద్ బస్సులు నడిచినవి అట్టి బస్సుని రద్దు చేయడంతో ప్రజలకు ప్రయాణం చేయడానికి చాలా ఇబ్బందులు అవుతున్నాయని అన్నారు.ఇప్పుడైనా పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంటనే బస్ సర్వీసులను పునరుద్ధరించాలని గ్రామాలలో నైట్ ఆల్ట్ బస్సులు కూడా పునర్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంద) సీనియర్ నాయకులు మాజీ సర్పంచి కూసు అప్పారావు. మాజీ ఎంపీటీసీ సభ్యులు పమ్మి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు వేముల ఉపేందర్, బీఎస్పీ నాయకులు మట్టే గురుమూర్తి. ఎమ్మార్పీఎస్ నాయకులు చింతిరాల నాగభూషణం. పి వై ఎల్ మండల అధ్యక్షుడు ఉన్నాం నరేష్. ఉన్నావ్ నాగేశ్వరరావు. పమ్మి జగదీష్. పిడిఎస్సి నాయకుడు తిమ్మిడి రఘుబాబు. భాష పొంగు నాగేష్.జానీ. యాకోబు తదితరులు.పాల్గొన్నారు...

బీసీ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ సహకారంతో అందజేసిన బొట్ల నరేష్,శనిగరపు రాజేంద్రప్రసాద్

నల్లబెల్లి,07,డిసెంబర్(తరంగాలు): నల్లబెల్లి మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులకు చలి తీవ్రత తో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ఏ బి ఎస్ ఎఫ్. జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, స్వేరోస్ ఇంటర్నేషనల్ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్ర ప్రసాద్ దృష్టికి తీసుకు వచ్చారు.విద్యార్థుల సమస్య పై స్పందించి స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు స్పందించి బీసీ హాస్టల్లో చదువుతున్న 40 మంది విద్యార్థులకు దుప్పట్లు అందించడం అభినందనీయమని ఏ బి ఎస్ ఎఫ్. జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ అన్నారు.విద్యార్థులకు దుప్పట్లు ఏర్పాటు చేసిన స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సంక్షేమ అధికారి శంకర్ బీసీ హాస్టల్ సంక్షేమ అధికారి రాజేష్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు రగ్గులు పంపిణీ

లిరంగలీలా మైదానం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చీవుకుల సతీష్ సహకారంతో రగ్గులు అందజేత

వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 7,(తరంగాలు) రంగలీల మైదానం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరపాలక కార్మికులకు రగ్గుల పంపిణీ చేశారు .రగ్గుల దాత చీవుకుల సతీష్ సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని రంగలీలా మైదానం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మల అంబేద్కర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక ఎంహెచ్ఓ రాజేష్, సీఎంహెచ్వో రాజిరెడ్డి,40 డివిజన్ కార్పొరేటర్ మారుపల రవి,32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మారవి, జిల్లా 30 ఇంటర్నేషనల్ వాకర్ అసోసియేషన్ ఏవీపీ తడక కుమారస్వామి, 303 గవర్నర్ పంచభట్ల ఎల్ల గౌడ్,ఎలెక్టెడ్ గవర్నర్ కూరాకుల భారతి, మాజీ గవర్నర్ చింతం సారంగపాణి,కోశాధికారి కస్తూరి రాజు,నాయకులు రోజా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.గతంలో కూడా రంగలీల మైదానం వాకర్స్ అసోసియేషన్ బ్లడ్ క్యాంప్ సందర్భంగా అప్పుడు టిఫిన్ కార్యక్రమం ఏర్పాటు చేసి అదేవిధంగా రామజన్మ భూమిలో విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఏర్పాటు చేసినప్పుడు వారికి తోచిన సహాయం చేస్తూ రంగలీలా మైదానం వాకార్స్ అసోసియేషన్ వారికీ ఎల్లవేళలా సహకారం అందిస్తూ ముందుకు నడిపిస్తున్న చివుకుల సతీష్ కి ఈ సందర్భంగా రంగలిలా మైదానం వాకర అసోసియేషన్ వారు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగలీల మైదానం వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గుడిమల్ల మోహన్,ప్రధాన కార్యదర్శి సిరంగి రాజ్ కుమార్,సలహాదారులు వంగరి కోటి, కడారి కుమార్ అసోసియేషన్ నాయకులు బండి రాజమణి, గూడూరు మల్లేశం,రవి, యాదవ్,గుర్రపు కిరణ్,తాళ్ల కుమార్,శ్రీపతి కుమార్,రణం శ్రీనివాస్,నరిగెళ్లచెన్న దేవర రాజేందర్,వాసూరి శీను,దేవర శ్రీనివాస్,జవాన్లు ఓరుగంటి జీవన్,కొమురెల్లి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.